# ప్రజాపాలన

# హైదరాబాద్ ప్లస్

సెప్టెంబర్ 28- 2018
శుక్రవారం
పేజీలు:8

హైదరాబాద్,రంగారెడ్డి,నల్లగొండ,మహబూబ్‌నగర్,ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్,వరంగల్, పెద్దపల్లి


# అధికారికంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి




**హైదరాబాద్(ప్రజాపాలన):**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న చెప్పారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 103వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ అధికారికంగా నిర్వహించింది. హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి జోగు రామన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీలు దత్తాత్రేయ, బీబీ పాటిల్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మహిళా సహకార సంఘం చైర్మన్ గుండు సుధారాణి, ఉన్నతాధికారులు, బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదినం సందర్భంగా మంత్రి రామన్న శుభాకాంక్షలు తెలిపారు. తమ ఆదిలాబాద్ జిల్లాలో పుట్టిన నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం ఉంటే మళ్ళీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని జోగు రామన్న అన్నారు. బీసీల రిజర్వేషన్లతో పాటు మహిళలకు రిజర్వేషన్లు పెట్టినమని చెప్పారు.

బీసీలకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని మంత్రి రామన్న తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా కార్పొరేట్ విద్యాలయాలకు ధీటుగా విద్యను అందించేందుకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశామన్నారు. బీసీలకు విదేశీ విద్య పథకం తెచ్చామని, ఇవ్వటి కే 500 మంది విద్యార్థులను విదేశాలకు పంపించామన్నారు. పలు రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రులు, స్వయంగా బీసీ ప్రధాని ఉన్నా ఎక్కడా ఇలాంటి పథకం లేదన్నారు. ఎవ్వరు అడగకుండానే వందకు వంద శాతం ఉచితంగా సన్న బియ్యం, స్కాలర్ షిప్ అందిస్తున్నామని మంత్రి రామన్న వివరించారు.బీసీలకు సబ్సిడీ కింద లోన్లు ఇస్తున్నామని మంత్రి రామన్న చెప్పారు. బీసీ కుల వ ృత్తులను కాపాడాలని తాము ఇతర రాష్ట్రాలలో తిరిగి దేశంలో ఎక్కడ లేని విధంగా రజకులకు, నాయి బ్రాహ్మణులకు 250 కోట్లు, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ, బెస్త కులస్తులకు చేపల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని కుల వ ృత్తులను కాపాడుకుంటామన్నారు.

## ఎమ్మెల్యే గారూ....రైల్వే అండర్ బ్రిడ్జి ఇలానే ఉంటుందా...?

- ●బయటపడుతున్న ఇనుప చువ్వలు
- ● బ్రిడ్జి మధ్యలో గుంతల మయం
- ● వర్షం వస్తే చెరువును తలపిస్తున్న వైనం
- ● పేరుకుపోయిన ఇసుక మేట్లు
- ● అస్తవ్యస్థంగా ప్లాట్ పామ్స్
- ●ఇసుక వల్ల జారుతున్న ద్విచక్ర వాహనాలు
- ● ఇనుప చువ్వలపై పడితే ప్రాణాలు గాలిలోకి
- ●ప్రాణాలను పోతేనే స్పందిస్తారా...?
- ●నిర్లక్ష్యంలో మున్సిపల్, ఆర్అండ్‌బి శాఖలు







2లో

లిప్రెస్‌నోట్: 1లి పర్యాటక స్థలాల్లో మెరుగైన పౌర సేవలు అందించినందుకుగాను జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీకి ఉత్తమ పర్యాటక అవార్డును కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కె.జె.అల్ఫాన్స్ నేడు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అందజేశారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ దాసరి హరిచందన, శ్రీనివాస్‌రెడ్డి ఈ టూరిజం అవార్డును కేంద్ర మంత్రి చేతుల మీదుగా స్వీకరించారు. జీహెచ్ఎంసీకి వరుసగా రెండవసారి జాతీయ స్థాయి పర్యాటక శాఖ అవార్డు లభించింది. పర్యాటక ప్రాంతాల్లో మెరుగైన పౌర సేవల నిర్వహణకుగాను కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 2016-17 సంవత్సరానికి గాను నేషనల్ టూరిజం అవార్డును ప్రకటించింది. గత 2015-16లో కూడా హైదరాబాద్‌కు కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ అవార్డు లభించిన విషయం విదితమే. గ్రేటర్ హైదరాబాద్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం ప్రధానంగా పారిశుధ్య కార్యక్రమాలను అత్యంత మెరుగైన రీతిలో నిర్వహించేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాల పై

## గ్రేటర్ హైదరాబాద్‌కు మరోసారి
# కేంద్ర పర్యాటక శాఖ అవార్డు




స్వచ్ఛ భారత్ మిషన్ పి.ఎం.యు విభాగం పూర్తిస్థాయిలో సమీక్షించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నగరంలోని పర్యాటక ప్రాంతాల్లో ఉత్తమ పౌర సేవల నిర్వహణకుగాను కేంద్ర పర్యాటక శాఖ ఈ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం అందజేయనున్నారు. స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా నగరంలో 44లక్షల డస్ట్‌బిన్‌లను ఉచితంగా పంపిణీ, 2వేల స్వచ్ఛ ఆటోల ఏర్పాటు, గార్బేజ్ వర్నలబుల్ పాయింట్స్ ఎత్తివేత, పరిచయం కార్యక్రమం, కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ క్రింద పౌర సేవల ఏర్పాటు తదితర అంశాలతో కూడిన సవివర నివేదికను జీహెచ్ఎంసీ కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖకు సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన కేంద్ర పర్యాటక శాఖ నేషనల్ టూరిజం అవార్డును ప్రకటించింది. హైదరాబాద్ నగరంలోని ప్రధాన పర్యాటక స్థలాలైన గోల్కొండ, చార్మినార్,

6లో

## శక్తి యాప్ అవగాహన సదస్సు

కూసుమంచి ప్రజా పాలన: పాలేరు అసెంబ్లీ నియెజకవర్గ స్థాయిలో శక్తి యాప్ అవగాహన సదస్సు ది:30-09-2018 ఆదివారం ఉ.గం.11:00 లకు ఈ.యస్.ఆర్ క్యాంప్ ఆఫీస్ కూసుమంచి నందు జరుగును,తప్పక హాజరుకాగలరు. డా.ఈడా శేషగిరిరావు(%జుూ=%) కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ శరత్ ప్రకటనలు తెలియజేశారు. దీనికి మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభిమానులు ,నాయకులు పాల్గొన్నారు.

## 103 జయంతి వేడుకలు



కూసుమంచి ప్రజా పాలనా: కూసుమంచి మండలంలోని గ్రంథాలయంలో కొండ లక్ష్మణ బాపూజీ గారి 103 జయతి వేడుకలను గురువారం జరిపినారు . ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సభ్యులు మరియు పలు గ్రామాల ప్రజలు అభిమానులు పాల్గొన్నారు

## కుల రక్కసి దిష్టి బొమ్మ దహనం



కూసుమంచి ప్రజా పాలనా : జ్యోతి రావు పులే 146 వ జయంతి సందర్భంగా ,న్యూ డెమోక్రసీ పార్టీ అద్వర్యంలో గురువారం ర్యాలి నిర్వహించి కుల రక్కసి దిష్టి బొమ్మను దహనం చేశారు . ఈ సందర్బంగా పార్టీ నాయకులూ ,పార్టీ కార్యదర్శి కే సురేష్ మరియు %జూశీష% జిల్లా నాయకురాలు పి శోబ రాణి మాట్లాడుతూ భారతదేశంలో నిచేన మెట్ల లాంటి కుల వృక్షం కింద దళితులు ,ఆదివాసులు ,గిరిజనులు ,మైనారిటీ లు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .తెలుగు రాష్ట్రాలలో పాలక వర్గ పార్టీ ముసుగులో అగ్ర వర్ణులు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారని పరువు హత్యల పేరుతో దళితులను దారుణంగా హత మారుస్తున్నారని ఇట్టి మరణ కాండను అరికట్టేంత వరకు ,న్యూ డెమోక్రసీ పార్టీ పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్ ,కే రోశయ్య ,ఎన్ వెంకన్న ,సుదర్శన్ ,నాగేశ్వరరావు ,ప్రభాకర్ ,%జూశీష% మహిళా నయకురాలు కల్పనా ,లక్ష్మి ,మణెమ్మ ,వెంకటమ్మ ,శ్రీలత మరియు పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌పిడియల్ ట్రాన్స్-కో ఎస్ఈ జన్మదిన వేడుకలు



మల్లాపూర్: సెప్టెంబర్ 27 (ప్రజాపాలన) ఎన్.పి.డి.సి.యల్ ట్రాన్స్-కో, ఎస్.ఈ శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో గల సబ్ స్టేషన్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య, లైన్ ఇన్స్పెక్టర్ అశోక్, లైన్ మెన్లు సతీష్, ప్రకాష్, సిబ్బంది సోమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను వంచించిన పాలకులకు బుద్ధి చెప్పాలి




ప్రజాపాలన( సదాశివపేట) : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రజలను వంచించిన పాలకులకు బుద్ధి చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. గురువారం సదాశివపేటలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ద్వితీయ మహాసభలకు ఎం తాజుద్దీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామన్న మోడీ పాలనలో ధరలు అంతం లేకుండా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచి0దని ఆవేదన వ్యక్తులు చూశారు .ఉపాధి హామీ పథకానికి నిధులు కుదించి గ్రామీణ పేదల పొట్టలు కొడుతున్నారన్నారు .ఉపాధి పనులకు నిధులు పెంచి సంవత్సరంలో రెండు వందల యాభై రోజులు పనులు కల్పించి రోజుకు ఐదు వందల రూపాయలు కూలీ ఇవ్వాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి ,పేదలకు డబుల్ బెడ్రూమ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య ,తదితర వాగ్దానాలను గాలికి వదిలేసి సంక్షేమాన్ని విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కెసిఆర్కే దక్కిందన్నారు. కేసిఆర్ కు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు . ఐదేళ్లు పరిపాలించే మని ప్రజలు అధికారమిస్తే తొమ్మిది నెల్ల ముందే అసెంబ్లీ రద్దు చేసి పాలన చేయలేనని చేతులెత్తేసిన టీఆర్ఎస్కు ఓట్లు అడిగే అధికారం లేదని అన్నారు .మిషన్ భగీరథ ద్వారా వేలాది కోట్ల రూపాయలు దిగమింగారని ,ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందించిన తరువాతనే ఓట్లు అడుగుతామని ప్రకటించిన కెసిఆర్ నీరు ఎక్కడి ఇచ్చాడని ప్రశ్నించారు .ప్రజలను అన్ని విధాలుగా వంచించిన దుష్ట పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలు అక్టోబర్ రెండు మూడు తేదీలలో వేములవాడలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు .సంఘాలు అనంతరం సంగారెడ్డి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘానికి అధ్యక్షులుగా కె యాదయ్య , ప్రధాన కార్యదర్శిగా ఎం తాజోద్దీన్, ఉపాధ్యక్షులుగా పూలమ్మ, సహాయకార్యదర్శిగా శాంతయ్య, కోశాధికారిగా పెంటయ్య, కార్యవర్గసభ్యులుగా ఈ యాదగిరి , ఎస్ నారాయణ, ఎం ఆనందం, ఏం మరియమ్మ, అంతమ్మ, జనార్థన్, యాదయ్యను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్ , వ్యవసాయ కార్మిక . సంఘం నాయకులు యాదయ్య ,సునిత ,పూలమ్మ, హంసమ్మ, జిల్లా కార్యదర్శి రాజు తదితరులు%బ% పాల్గొన్నారు

### ఇచ్చిన హామీలు అమలు పరచడంలో

# టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం: జడ్పిటిసి సంగమేశ్వర్



ప్రజాపాలన (సదాశివపేట్) :టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచడంలో విఫలం అయ్యిందని జడ్పిటిసి సంగమేశ్వర్ అన్నారు. గురువారం సదాశివపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ సమావేశ కార్యక్రమంలో మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబనికి డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని సభ్యుడు సంగమేశ్వర్ తహశీల్దార్ ని నిలదీశారు.ఇక దళితులకు ఇస్తామన్న 3 ఎకరాల భూ సంగతి ఏమైందని మండి పడ్డారు.అసలు ఇప్పటివరకు లబ్ధిదారులను గుర్తించక పోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ మంచినీటి పనులు నత్తనడకన సాగుతున్నా యని ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులపై ధ్వజమెత్తారు. భగీరథ పైపులైన్ వేసందుకు రోడ్లను తవ్వి నిర్లక్ష్యం గా వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొర్రెల పుంపిణీ పథకం నీరుగారుతుందని చందాపూర్ ఎం.పి.టీ. సి బక్కన్న యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేక అధికారుల పాలనలో మౌలిక సమస్యలు పల్లెలో తిష్టవేసిన యని అధికారులు గ్రామాల్లో పర్యటించడం లేదని సభ్యులు వాపోయారు.మండల వ్యాప్తంగా పంటలకు తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యం లో మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని,పంటలు నష్టపోయి రైతులు ఆర్థికంగా చితికి పోయారన్నారు.రైతు బంధు పెట్టుబడి సహాయంతో పాటు ప్రభుత్వం ఎకరాకు 30వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని కోణాపూర్ ఎంపీటీసీ సంగమేశ్వర్ డిమాండ్ చేశారు.గ్రామాల్లో విద్యుత్తు శాఖ అధికారుల పనితీరుబాగులేదని జెడీపీటీ సి సభ్యుడు అధికారులను ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పబ్బతి లక్ష్మమ్మ, తహశీల్దార్ మైపాల్ రెడ్డి, ఇంచార్జీ డీవో సుజాత నాయక్, జడ్పిటిసి సంగమేశ్వర్, ఎంపీటీసీలు బక్కప్ప, సంగమేశ్వర్ గంగయ్య ,జనారెడ్డి ,బాలమణి, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా అనంతపూర్‌లో హిందీ దివస్ మహోత్సవం




హిందీ సేవ సదన యస్, గైబువల్లి గారి ఆధ్వర్యంలో అనంతపూర్ లో హిందీ దివస్ మహోత్సవం లో హిందీ భాష అభివ ృద్ధికి సేవలందించినటువంటి తెలుగు రాష్ట్రాల వారికి వివిధ రకాల పురస్కారాలతో సన్మానించడం జరిగింది అందులో భాగంగానే తెలంగాణ నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అచ్చపేట హిందీ కేంద్ర వ్యవస్థాపక్, ఏ కే, రాజు ను హిందీ భాష సేవకు క ృషిచేసినందుకు లిహిందీ సేవి అవార్డ్‌లి తొ అనంతపూర్ లో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ హిందీ సంస్థ న్యూ ఢిల్లీ ఉప అధ్యక్షుడు భగవంత రావు కవుడే హిందీ ప్రచార సభ హైదరాబాద్ సెక్రెటరీ ప్రొఫెసర్ సురేష్ పూరి, మరియు అనంతపూర్ జిల్లా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మరియు జిల్లా కలెక్టర్ డిఇఓ, సెక్రెటరీ గైబువల్లి మొ" అధికారులు ద్వారా ష్కెలాన్ ను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హిందీ సేవి పురస్కారాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఏ కే రాజు, ఈ సందర్భంగా తెలియజేశారు

## ఏకే రాజుకు హిందీ సేవా అవార్డ్



హిందీ సేవ సదన యస్, గైబువల్లి గారి ఆధ్వర్యంలో అనంతపూర్ లో హిందీ దివస్ మహోత్సవం లో హిందీ భాష అభివృద్ధికి సేవలందించినటువంటి తెలుగు రాష్ట్రాల వారికి వివిధ రకాల పురస్కారాలతో సన్మానించడం జరిగింది అందులో భాగంగానే తెలంగాణ నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అచ్చపేట హిందీ కేంద్ర వ్యవస్థాపక్, ఏ కే, రాజు ను హిందీ భాష సేవకు కృషిచేసినందుకు లిహిందీ సేవి అవార్డ్‌లి తొ అనంతపూర్ లో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ హిందీ సంస్థ న్యూ ఢిల్లీ ఉప అధ్యక్షుడు భగవంత రావు కవుదే హిందీ ప్రచార సభ హైదరాబాద్ సెక్రెటరీ ప్రొఫెసర్ సురేష్ పూరి, మరియు అనంతపూర్ జిల్లా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మరియు జిల్లా కలెక్టర్ డిఇఓ, సెక్రెటరీ గైబువల్లి మొ" అధికారులు ద్వారా ప్లెలాన్ ను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హిందీ సేవి పురస్కారాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఏ కే రాజు, ఈ సందర్భంగా తెలియజేశారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా గ్రామాల్లో పర్యటన

### ఎంపిడిఓ వెంకటేష్ జాదవ్



మెట్‌పల్లి: సెప్టెంబర్ 27 (ప్రజాపాలన) మెట్ పల్లి మండలం జగ్గసాగర్ మరియు రామలచ్చక పెట్ గ్రామలలో స్వచ్ఛ సర్వేక్షన్ సన్నహల్లో భాగంగా గ్రామలలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ నర్సరీలను తనిఖీ చేయడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయితీ నర్సరీ ఏర్పాటు చేయవలసి ఉన్నందున గ్రామంలో నర్సరీలను గుర్తించిన స్థలములో భూమిని చదును చేసి ఉంచవల్సిందిగా ఉపాధిహామీ సిబ్బందిని అదేశించడమైనది, జగ్గసాగర్ లో లక్ష మరియు రామ లచ్చకపెట్ లో 70 వేలు మొక్కలు పెంచడానికి సన్నాహాలు చేయడం జరుగుచున్నవి. జగ్గసాగర్ లో హరితహారం కింద నాటిన మొక్కలకు ఉపాధిహామీ కూలీలా ద్వారా నీటిని పోయించడంపై తనిఖీ నిర్వహించడం జరిగింది. నాటిన మొక్కలు ఎండిపోకుండా కాపాడవాల్సిందిగా ఎఫ్ ఏ లను ఆదేశించడం జరిగింది. రామలచ్చక పెట్ అంగన్ వాడి నందు ఉపాధి హామీ నిధులతో 25,000 మరుగుదొడ్డి నిర్మాణం తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జగన్ రెడ్డి, ఏపీవో అనిల్, ఎఫ్ ఏ లు మంగిపాల్ మరియు వినోద్ లు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



శేర్లింగంపల్లి ప్రజాపాలన న్యూస్:26/09, 4:46 కుమార్ సాగర్ హెచ్ సీయూ : ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ మహా సభాలు 2018 లొజరిగాయి. ఇందులో బాగంగా నూతన కార్యవర్గాని ఎన్నిక చేశారు. హెచ్ సీయూ విద్యార్థి నాయకుడు మిద్దెల కుమార్ సాగర్ ని హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీగా నియమించారు. ఈ కరిక్రమం లో కుమార్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు, ఇ భధ్యతా ఇచ్చిన స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నిరంజన్ కి మరియు సిటీ ప్రెసిడెంట్ శంకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### మునిసిపల్ ఛైర్ పర్సన్ - విజయలక్ష్మీ దేవేందర్ రెడ్డి



జగిత్యాల: సెప్టెంబర్27 (ప్రజాపాలన) జగిత్యాల జిల్లాకేంద్రం పురపాలక సంఘ కార్యాలయములో శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతిని మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ 1915 సెప్టెంబర్ 27న ప్రస్తుత జిల్లా అయిన కుమురంభీం, వాంకిడి గ్రామములో జన్మించాడని కొండా లక్ష్మణ్ బాపూజీ స్వగృహం పేరు జల దృశ్యం (హైదరాబాదులో) అని తెలంగాణా విమోచన ఉద్యమములో, ప్రత్యేటక తెలంగాణ ఉద్యమంలో పేరు పొంది ఆయన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్గా, మంత్రిగా పని చేసి పప్రత్యేక తెలంగాణ సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి వ్యక్తీ (1969లో) అని 1986లో రాష్ట్రంలోని బీసి కులాలను ఏకం చేసి తిరుపతిలో మహా సభను నిర్వహించారు అని చైర్ పర్సన్ తాటిపర్తి విజలక్ష్మీ దేవేందర్ రెడ్డి అన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ జల దృశ్యం లోనే స్థాపించబడినది. తెలంగాణ ఉద్యాన విశ్వా విద్యాలయానికి కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టబడిందని, శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారంగా జరుపుకునుటలో బాగంగా జగిత్యాల పురపాల సంఘంలో జరుపుకోవడం జరిగినదని ఇట్టి కార్యక్రమలో 8 వ వార్డు సభ్యులు హన్మండ్ల జయశ్రీ రఘు, టి.డి.పి. ఫ్లోర్ లీడర్ 29వ వార్డు సభ్యులు బలే లత శంకర్, మునిసిపల్ కమీషనర్ ఎ.సంపత్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌలమద్దిలో కొండ లక్ష్మణ్ బాపూజీ 103 వ జయంతి వేడుకలు



మెట్ పల్లి: సెప్టెంబర్ 27 (ప్రజాపాలన) మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామంలోని గ్రామపంచాయితీలో కొండ లక్ష్మణ్ బాపుజి 103 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరోబార్ వాసాల రాములు, నాయకులు శంకర్, లింగారెడ్డి, మల్లయ్య లు పాల్గొన్నారు. నిరంకుశ నిజం వ్యతిరేక మరియు తెలంగాణ తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27 న జన్మించాడు. స్వతంత్రోద్యమంలో మరియు నిరకుంశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1952 అసిఫాబాద్ నుంచి ఎన్నికై హైదరాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత కూడా శాసన సభ్యుడిగా ఎన్నికై 1971 వరకు కొనసాగాడు. నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ కోసం కోసం 1969 లో మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా వదిలేసిన నిబద్ధన కలిగినా రాజకీయవేత్త. 1969 మరియు 2009-12 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషి చేశాడు. 21 సెప్టెంబరు 2012 నాడు 97 వయస్సులో హైదరాబాద్ లో మరణించాడు.

## మహిళలకు చీరలు కోలలు, సౌండ్ సిస్టం పంపిణీ

### ఎంపీపీ పానుగోటి శ్రీనివాసరావు



వెల్గటూర్ : సెప్టెంబర్ 27( ప్రజా పాలన)మండలంలోని కోటిలింగాల గ్రామానికి చెందిన 25 మంది మహిళలకు ఎం.పీ.పీ పానుగోటి శ్రీనివాసరావు. గురువారం మండల కార్యాలయంలో చీరలు, కోలలు, సౌండ్ సిస్టం అందజేశారు. అనంతరం మొక్కరావుపేట గ్రామానికి చెందిన 25 మంది వాయిద్య కళాకారులకు దప్పులు అందజేశారు. మరియు ఇదే గ్రామానికి చెందిన యువసేన యూత్ సభ్యులకు క్రికెట్ కిట్టును పంపిణీని చేశారు. వెల్గటూర్ యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ముల్కల గంగారం, తె.రా.స మండల శాఖ అధ్యక్షులు మూగల, సత్యం, కోటిలింగాల దేవస్థానం చైర్మన్ పదిరే నారాయణ రావు, తె.ర.స ఎస్.సి సేల్ మండల అధ్యక్షులు కొప్పుల సురేష్, ఎం.పీ.టీ.సీ, పత్తిపాక వెంకటేష్, ఇప్పలి లచ్చయ్య, గోళ్ళ శంకరయ్య, మాజీ సర్పంచులు కుంటాల రాజు, పాదేటి రవి, యాగండ్ల శ్రీను, జక్కుల రాములు, నాయకులు ఏలేటి చంద్ర రేడ్డీ,నూనె శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, కనపర్తి సుధాకర్, రావు సుగ్రీవ రావు, గెల్లి శేఖర్, మద్ది మురళి, బందెల రాజు, జూపాక కుమార్ పెద్దూరు భరత్, కాసం సంతోష్, రాపాక శ్రీను, జగదం కోటి ,రఫీ,కుసా మధుకర్, కనుకురి శ్రీధర్, పాల్గొన్నారు.

## మంచి పనులకు సమాజంలో గుర్తింపు

జోగులాంబ గద్వాల(వడ్డెపల్లి)సెప్టెంబర్ 27 ప్రజాపాలన : వడ్డేపల్లి మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షేక్ అస్లాం షరీఫ్ తండ్రి షేక్ ఖాదర్ షరీఫ్ 23 వ వర్ధంతి గురువారం పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మంచి పనులకు సమాజం లో ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని ,తల్లిదండ్రులను విమర్శించకుండా వారి గౌరవం కాపాడాలని, తన తండ్రి స్వర్గస్తులై 23 సంవత్సరాలు అయినా తండ్రిని స్మరించు కుంటున్న అస్లాం అభినందనీయుడు అని ఆమె అన్నారు. అస్లాం భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని వక్తలు అనడం జరిగింది .ఈ సందర్భంగా పాఠశాలల్లోని 260 మంది విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు .అలాగే ఇటీవల జరిగిన పరీక్షల్లో మొదటి, ద్వితీయ ,తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే పాఠశాలలకు కొన్ని పుస్తకాలు స్వీపర్ ఆనందంకు ,వంట ఏజెన్సీ కృష్ణలకు ప్రత్యేక బహుమతితో సత్కరించారు .ఈ కార్యక్రమంలో రత్నకుమారి, సూర్యబాబు, నాగమద్దిలేటి ,మజీద్, తిరుపతయ్య ,అపర్ణ ,అంజి శ్యామల, రాజశేఖర్ పాల్గొన్నారు .

ప్రజాపాలన

# అలుపెరగని యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

## పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్



కోరుట్ల: సెప్టెంబర్ 27 (ప్రజాపాలన) అలుపెరగని యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఆనంతరం ఈసందర్భంగా రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమం లోను చురుకుగా పాల్గొన్నారని, 1952 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఆసిఫాబాద్ నుండి ఎన్నికై హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారని అన్నారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమం పాల్గొన్నారని, 1969 లో మంత్రి పదవిని త ృణ ప్రాయంగా వదిలిలేసి గుర్త చేశారు. రాష్ట్ర చేనేత సహకర రంగానికి ఎనాలేని సేవలు చేసారని, అభివ ృద్ధికి ఎంతో క ృషి చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గుంటుక శ్రీనివాస్, మాజీ పట్టణాధ్యక్షుడు చిలుక గంగారాం, రాష్ట్ర, జిల్లా నాయకులు గడ్డం మధు, జక్కుల ప్రసాద్ ,జిల్లా ధనుంజయ, వాసల గణేష్, ఆదేపు మధు, రుద్ర సుధాకర్, ఆదేపు నరేష్, జిందం లక్ష్మీ నారాయణ, కటుకం గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో రాహుల్‌గాంధీ దిష్టి బొమ్మ దహనం

## కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ బిజెపి నాయకులు



మెట్‌పల్లి: సెప్టెంబర్ 27 (ప్రజాపాలన) మెట్ పల్లి పట్టణంలో బిజెపి నాయకులు రాహులు గాంధీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా దేశాన్ని దోచుకొని దాచుకున్న కాంగ్రెస్ నాయకులు మతి భ్రమించి కావాలనే ప్రధాని మోడీ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. యూపిఏ1, యూపిఏ2 హయాంలో కాంగ్రెస్ పార్టీ స్కాంగ్రెస్ పార్టీ గా మారి బొగ్గు కుంభకోణం, మైనింగ్స్ కుంభకోణం, 2జి స్పెక్ట్రమ్ వంటి అనేక కుంభకోణాలు చేసి భారతదేశం పరువు మంటగలిపిన సంగతి ప్రజలందరికీ తెలిసిందే, గత నాలుగున్నర సంవత్సరాలుగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సబ్ కా సాద్ – సబ్ కి వికాస్ నినాదంతో అన్నివర్గాల వారి సంక్షేమం కోసం క ృషి చేస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు రాపేల్ ఒప్పందాన్ని కుంభకోణం మాదిరిగా చిత్రీకరిస్తున్నారని ఇది దొంగే పోలీస్ పోలీస్ అని అరుస్తున్నట్లు ఉందని ఎద్దేవాచేశారు. ఎవరి ప్రభుత్వాలు కుంభకోణలు చేసాయో దేశ ప్రజలకు తెలుస్తున్నదని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చేపతారని , ప్రధాని పై పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తున్న పప్పు రాహులు మీకు దమ్ముంటే గెలిచి మాట్లాడమని, కుంభకోణం అని అంటున్న దానిని నిరూపించుకోవడానికి బిజెపి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంప శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి చెట్లెపల్లి సుఖేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుంటూక సదా శివ్ , మత్స్య శాఖ జిల్లా కన్వీనర్ మర్రి పోచయ్య, బీజేవైఎమ్ జిల్లా కార్యదర్శి రమేష్, తోకల సత్యనారాయణ, సుంకేటి విజయ్, ఐటి కన్వీనర్ మిట్టపల్లి సాయికుమార్, పల్మి ప్రదీప్, అల్లే మనోజ్, ఆర్మూర్ రంజిత్, ఓంకరి అంజయ్య, వాల్గోటి నరేష్, వాల్గోటి నరేందర్ వాసు, అరిగెల అజయ్ పటేల్, రమేష్ యాదవ్, బొండ్ల నరేష్, జయక ృష్ణ తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 103వ జయంతి వేడుక



తొర్రూరు మహబూబాబాద్/ (ప్రజాపాలన): తొర్రూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 103 వ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ టి ఈశ్వరయ్య, తొర్రూరు డిఎస్పి జి మదన్ లాల్, తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గుండె బాబు, తొర్రూరు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కోటా చల%శీ%, డాక్టర్ గడ్డం రాజు, విచ్చేశారు, ఈ కార్యక్రమంలో మొదటగా స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఒక తెరిచిన పుస్తకమని, వారు ప్రతి ఒక్కరి స్ఫూర్తి ప్రదాత అని ప్రతి యువకుడు వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అణగారిన వర్గాల గొంతుఅని వారు మూడు తరాల ఉద్యమాలను ముద్దాడిన ఉద్యమ నాయకుడు అని అన్నారు, వారు బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవ మరువ లేనిదని నేటి యువత ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడచి బడుగు బలహీన వర్గాల అభివ ృద్ధే ధ్యేయంగా పోరాటాలు చేయాలనీ అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం ఈశ్వర్, పి ఓ పి ఏ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మార్కండేయ మందిర కమిటీ అధ్యక్షులు చిట్యాల విద్యాసాగర్, పీ టీ డబ్ల్యూ అధ్యక్షులు తుమ్మ వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు చిట్యాల శంకర్, కూరపాటి జగన్, అంకం సురేష్, చిట్యాల వెంకన్న, కళ్యాణ్, రాజు, మోహన్, వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాలకు చెందిన పద్మశాలి సంఘ నాయకులు

# శానిటేషన్ సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కార్పొరేటర్





శేరిలింగంపల్లి ప్రజాపాలన న్యూస్ :గచ్చిబౌలి డివిజన్ గురువారం రోజున కేశవ్ నగర్ లోని రేయ్ హౌసెస్ ని గచ్చిబౌలి కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, నాయకులు పరిశీలించారు. శానిటేషన్ సిబ్బంది పై అసంత ృప్తి వ్యక్తం చేశారు. విధి విధానాలు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. రేయ్ హౌసెస్ లో బాత్రూం డోర్లు మరమ్మతులు చేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశించారు. అతిత్వరలో సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాగం జంగయ్య యాదవ్, ఇందిరా,అంజమ్మ, దారుగుపల్లి నరేష్,ఏరియా సభ్యులు స్వప్న,రాజు ముదిరాజ్ నాయకులు రమేష్ గౌడ్,జగదీష్, మల్లేష్,గిరి,నగేష్,స్థానికులు ఎల్లమ్మ,క ృష్ణవేణి,తిరుపతి, మహా దేవప్ప తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా జూలకంటి రంగన్న



దామరచర్ల ప్రజా పాలన న్యూస్ ....మండల కేంద్రంలో బిఎల్ఎఫ్. సిపిఎం. ఆధ్వర్యంలో మిర్యాలగూడ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా జూలకంటి రంగన్న ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేసి మండల కేంద్రంలోని కేక్ కటింగ్ చేసి నాయకులు పార్టీ కార్యకర్తలు సంబరాలను జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేసిన నాయకుడిగా ప్రజల మన్ననలు పొందిన ప్రజల మనిషిగా పేరుపొందిన వ్యక్తి రంగన్న నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనునిత్యం ప్రజా సేవే అంకితమైన ఉన్న వ్యక్తి జూలకంటి రంగన్న. మిర్యాలగూడ నియోజకవర్గ తరపున ఎస్ సి ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల వారి సమస్యలపై వినిపించగల ఏకైక వ్యక్తి రంగన్న నాగార్జునసాగర్ నీళ్ల కోసం వరి ధాన్యం మద్దతు ధర కోసం అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం స్పందించకుంటే రైతాంగం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి సమస్య సాధించిన మహానేత రంగన్న గారు అదేవిధంగా ఇళ్లస్థలాలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ రావడం కోసం పాదయాత్ర చేసి సాధించిన వ్యక్తి రంగన్న కాబట్టి నియోజకవర్గ ప్రజలు మరొక్కసారి రంగన్న గెలుపుకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎఫ్ .సి పి ఎం .నాయకులు చంద్రశేఖర్ యాదవ్ .ప్రకాష్ నాయక్ .పాపా నాయక్ .బాల సైదులు .దయానంద్ లింగారెడ్డి. సురేష్ .దయానంద్. దుర్గయ్య .రవీందర్ రెడ్డి. గోవింద్ రెడ్డి .ప్రసాద్ రాజు. మేష .శ్రీకాంత్ .అబ్బాస్ .పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



**జగిత్యాల: సెప్టెంబర్ 27 (ప్రజాపాలన) ఎలక్షన్ పై కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలక్టర్ డా.ఏ.శరత్, ఎస్పీ సింధు శర్మ, జాయింట్ కలెక్టర్ బి.రాజేషం, మెట్పల్లి సబ్ కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిఆర్వో అరుణశ్రీ, తదితరులు.**

# భూపతి మల్లయ్య మరణం టిడిపికి తీరని లోటు

●మల్లయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మోహన్‌లాల్

●మానుకోట తెదేపాలో ప్రతి కార్యకర్తకు ఆదర్శప్రాయుడని కితాబు




మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27 (ప్రజా పాలన): టీడీపీ పార్టీ అవిర్భభావం నుండి తన చివరి శ్వాస వరకు అదే పార్టీలో పని చేస్తూ ఎంతో మందికి స్వచ్ఛందంగా తన వంతు సహాయం చేస్తూ, తెలుగు దేశం పార్టీని బలోపేతం చేశారు భూపతి మల్లయ్య, తన జీవిత గమనంలో ఎన్నో విజయాలు, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, పార్టీని మానుకోటలో స్థిరపరిచిన వారిలో భూపతి మల్లయ్య చిరస్మరణీయుడని అన్నారు మానుకోట టిడిపి నాయకులు బానోతు మోహన్ లాల్. బుధవారం అనారోగ్యంతో మరణించిన భూపతి మల్లయ్య మరణ వార్త విని దిగ్భ్రఅంతికి గురయ్యానని, హైదరాబాద్ లో ఉన్న తాను హుటాహుటిన మల్లయ్య అంతిమ సంస్కారాలను దగ్గరుండి నడిపించాలని వచ్చానని, ఆయన కుటుంభానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా భూపతి మల్లయ్య తో తనకున్న అనుబంధాన్ని నెమరేసుకున్నారు మోహన్ లాల్. సమస్యలను తనదైన శైలిలో ఎదుర్కొంటూ పార్టీని పటిష్టం చేయడంలో తన మార్కు రాజకీయం తనకెంతో ఇష్టమని ఆయన అన్నారు. గురువారం ఉదయం భూపతి మల్లయ్య నివసాయానికి సతీసమేతంగా వచ్చిన మోహన్ లాల్ మల్లయ్య పార్థివ దేహానికి పులామాలతో నివాళీలు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూపతి మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాయాలని ఆకాంక్షించారు.

## క్రమశిక్షణ కలిగిన నాయకుడు భూపతి మల్లయ్య మరణం బాధాకరం

### - మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్



మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27 (ప్రజా పాలన): బుధవారం రాత్రి హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటూ అనారోగ్యంతో మరణించిన మానుకోట టిడిపి నాయకులు భూపతి మల్లయ్య పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు మానుకోట తాజా మాజీ ఎంఎల్ఏ బానోతు శంకర్ నాయక్. గురువారం ఉదయం భూపతి మల్లయ్య నివసాయానికి వచ్చిన శంకర్ నాయక్ మల్లయ్య పార్థివ దేహానికి పులామాలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూపతి మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మల్లయ్య గురించి రాజకీయాలలో క్రమశిక్షణ కలిగిన అతి కొంతమంది నేతలలో భూపతి మల్లయ్య ఒకరని, అలాంటి నేత మరణం తెదేపాకె కాదు సాటి రాజకీయ నాయకులకు పెద్ద లోటు అని చెప్పాలని అన్నారు. పార్టీలు వేరైనా ఆయన మాట తీరు ఎవరినీ నొప్పించకుండా ఉండేదని శంకర్ నాయక్ గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ తో పాటు వార్డ్ కౌన్సిలర్ ఫరీద్ తదితర తెరాస నాయకులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి భారత రత్న ప్రకటించాలి

## గొప్ప మానవతా వాది కొండా లక్ష్మణ్ బాపూజీ :శంతన్ రామరాజు



మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27 (ప్రజా పాలన):తన కోసం కాకుండా జనం కోసం బ్రతికిన గొప్ప మానవతా వాడి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆ మహనీయునికి భారత రత్న ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు శంతన్ రామరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు . గురువారం నాడు స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ఉపాధ్యక్షులు బొద్దుల రంజిత్ కుమార్ నేత అధ్యక్షతన జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 103 వ జయంతి వేడుకల్లో శంతన్ రామరాజు పాల్గొని మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక స్వతంత్ర సమరయోధునిగా , నిజం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొనటమే కాకుండా 1969 తెలంగాణ పోరులో సైతం పాల్గొని తన ఆకాంక్షని చాటుకున్నారు . బీసీల కోసం, బీసీల అభ్యున్నతికి తన జీవితాన్నే ధారపోసిన గొప్ప మహనీయుడని కొనియాడారు . వారు బౌతికంగా మన మధ్య లేకపోయినా వారు చూపిన పోరాట దారి మనకు సదా స్ఫూర్తి దాయకం అన్నారు. జనాభా సగానికి పైగా ఉన్న బీసీ లకు చట్ట సభల్లో రాజకీయ రిజేశ్వషన్లు విద్య వైద్య రంగంలో సమాన వాటా బీసీ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు , అర్హులైన ప్రతి బీసీ కి సబ్సిడీ రుణాలు అందించాలని, బీసీ హక్కుల కోసం బీసీ బంధువులు ముందుండాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గుంజే హన్మంతు , కార్యదర్శి బోనగిరి ఉపేందర్ , సహాయ కార్యదర్శి చిట్టిమల్ల రఘు , అన్నంగి రవి , యుగంధర్ , మెతుకు కుమార్ , పీట్ల సాయి ,రామరాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 103 వ జయంతి



జోగులాంబ గద్వాల (వడ్డెపల్లి)సెప్టెంబర్ ప్రజాపాలన :జోగులాంబ గద్వాల (వడ్డెపల్లి)సెప్టెంబర్ ప్రజాపాలన: వడ్డేపల్లి మండల కేంద్రమైన శాంతినగర్ లో టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అధ్యక్షతన బోధిని కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ 103 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన పటిమను కొనియాడడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా కోర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ పోరాట యోధుడు మరియు తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు క ృషి చేశారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం మంత్రి పదవిని వదులుకున్న గొప్ప పోరాట యోధుడు అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపల్ గజేంద్ర మరియు టీఆర్ఎస్వి నాయకులు ఖాజ బాలు పాల్గొనడం జరిగింది.

## పార్ట్ టైమ్ స్వీపర్ల పట్టించుకోని ప్రభుత్వం

### ఎనిమిది నెలలుగా జీతాలు లేక

### దుర్బరజీవితం గడుపుతున్న వైనం

అచ్చంపేట్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న స్వీపర్లకు ఎనిమిది నెలలుగా జీతాలు లేక దుర్బరజీవితం గడుపుతున్నామని స్వీపర్ల నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు కేశవులు ఒక ప్రకటనలో తెలిపారు. తాను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనునిత్యం ఉదయం గదులన్నీమరియు పాఠశాల ఆవరణ0 శుభ్రపరచడం జరుగుతుంది కానీ ఎనిమిది నెలలుగా జీతాలు లేక అప్పు తెచ్చుకుని ఒక్కపూట తిని ఒక్కపూట ఉపవాసం ఉండడం జరుగుతుంది మాకు ఇచ్చే నెలసరి జీతం నాలుగువేలు అది ఎనిమిది పది నెలలకోసారి ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి విషయం పై మా రాష్ట్ర నాయకులతో కలిసి మాత్రి జూపల్లి క ృష్ణారావు గారికి పలుమార్లు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.మీకున్యాయం జరిగేలా సహాయం చేస్తానని చెప్పి ఇంత వరకు ఏమిచెయ్యాలేదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తానని చెప్పినమాటలు నీటి మూటలుగానే మిగిలవాని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్నమ్మ రామలింగం కానుగుల ఎల్లయ్య రామచంద్రయ్య సలిమ్ లు పాల్గొన్నారు.

## సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ

## తెలుగు తమ్ముళ్ళ ప్రచారం



కల్లూరు, ప్రజాపాలన న్యూస్, సెప్టెంబర్ 27 : సత్తుపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, తాజా మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో తెలుగు తమ్ముళ్ళ ప్రచారం జోరందుకుంది. మండల పరిధిలోని ఖాన్‌ఖాన్‌పేటలోని రామాలయంలో తెలుగు తమ్ముళ్ళు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు కాటంనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి కూడా సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏగా మరోసారి విజయాన్ని సాధించి, హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. అధికార పార్టీ ఎంఎల్ఏ కాకపోయినప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్న సండ్ర వెంకట వీరయ్యకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాలు, కొరకొప్పు ప్రసాద్, ఖమ్మంపాటి సాయిలు, కొత్తపల్లి వెంకటి, బాలు, బైర్ల కాంతారావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం దారుల

## సర్వసభ్య సమావేశం

వలిగొండ ప్రజా పాలన:- మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ 36 వ సర్వసభ్య సమావేశం తేదీ 28-09-2018 శుక్రవారం ఉదయం. 11.00 గంటలకు జిల్లా పెంపకందారుల సహకార యూనియన్ లిమిటెడ్, నల్లగొండ కార్యాలయ ఆవరణలో మాన్యం చల్కా నందు జరుగును కావున ప్రాధమిక గొర్రెల పెంపకందారుల అద్యక్షులు అందరూ సకాలంలో పాల్గొనాలని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకందార్ల యూనియన్ జిల్లా డైరెక్టర్ ఆవుల స్వామి తెలిపారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 103వ జయంతి



వలిగొండ ప్రజా పాలన:- మండల కేంద్రంలో గురువారం రోజున గ్రంధాలయ శాఖ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 103 వ జయంతి వేడుకను చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమాలకు నాయకత్వం వహించారని స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ వాది ,తెలంగాణ కోసం మొట్ట మొదట తన పదవికి రాజీనామా చేసిన వ్యక్తి, ఇలాంటి మహనీయుని స్ఫూర్తితో బిసి సంఘాల నాయకులు ముందుకు సాగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం నాయకులు దిలీప్ కుమార్ , బొడిగె మహేందర్, బోళ్ల మహేష్, లెనిన్ , ఐటి పాముల సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల అంజయ్య, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు బత్తిని భిక్షపతి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు ,కార్యదర్శిలు మిర్యాల శ్రీనివాస్ గంజి రమేష్, సంతోష్ ,శంకరయ్య, గర్దాస్ మనోహర్ ,గ్రంధాలయం ఇంచార్జి పిట్టల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కార్యకర్తలు నడుం బిగించా



బీరుపూర్: సెప్టెంబర్ 27 (ప్రజాపాలన) బీరుపూర్ మండల్ కోల్వాయి గ్రామంలో ముక్య టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ ముప్పాల రాంచందర్ రావ్ హాజరై మాట్లాడుతూ కార్యకర్తలు మూకుమ్మడిగా నడుం బిగించి ప్రసారం చెయ్యాలని అన్నారు. సంజయ్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షుడు నారపాక రమేష్ కోలుముల రమణ రంగు సులోచన మల్లేశం చెట్ల జలజ రామకిస్ట్ గంగాధర్ గుండ మహేష్ మహేందర్ రాజన్న రమేష్ అశోక్ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్పీకర్ రాక...



చిట్యాల 27 ( ప్రజాపాలన) మండలంలోని చల్లగరిగ గ్రామానికి శుక్రవారం స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ప్రతి ఇంటికి, ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి విచ్చేయనున్నారని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంభం రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈకార్యక్రమానికి టిఆర్ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ, యూత్ కమిటీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఇంటింటికి కాంగ్రెస్ శక్తి యాప్ ప్రచారం

వలిగొండ ప్రజా పాలన:- మండల పరిధిలోని వర్క్ ట్పల్లి గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ శక్తి యాప్ ప్రచారంలో భాగంగా ప్రజలు రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గ్రామాల నుండే పార్టీకి బలంగా పనిచేసి కార్యకర్తలు మన పార్టీ అభ్యర్థి అయినా భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పార్టీకి కార్యకర్తలు బలంగా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మాడుగుల యాదగిరి ,మాజీ ఎంపిటిసి కల కోటి క ృష్ణమాచారి ,మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్ ,కాసోజు అనంత చారి ,బందారపు రవీందర్, స్వామి రమేష్ నరసింహ శ్యామ్ ప్రసాద్ సురేష్ పాల్గొన్నారు.

### గ్రేటర్ హైదరాబాద్‌కు మరోసారి

# కేంద్ర పర్యాటక శాఖ అవార్డు



**(మొదటి పేజీ తరువాయి)**చౌమహల్లా ప్యాలెస్, సాలర్‌జంగ్ మ్యూజియం, తారామతి బారాదారి, కులికుతుబ్ షా సమాదులు, ఫలక్‌నూమా ప్యాలెస్, పురాని హవేలి, రాష్ట్ర పురావస్తు శాఖ మ్యూజియం, మక్కా మసీద్‌ల వద్ద పర్యాటకులకు కల్పించిన సదుపాయాలను కేంద్ర పర్యాటక శాఖ పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేసింది. ఈ ప్రధాన పర్యాటక స్థలాల వద్ద మెరుగైన పారిశు ధ్య కార్యక్రమాల నిర్వహణ, త్రాగునీటికై ప్రత్యేకంగా నల్లాల ఏర్పాటు, రోడ్ల విస్తరణ, పబ్లిక్ డిఫేస్‌మెంట్ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం, పర్యాటక స్థలాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాల నిర్వహణ, చార్మినార్ పాదాచారుల ప్రాజెక్ట్, మొజంజాహీ మార్కెట్ పునరుద్ధరణ, ముర్గీచౌక్ పనరునిర్మాణం తదితర అంశాలను తన నివేదికలో జీహెచ్‌ఎంసీ పేర్కొంది. వీటితో పాటు మెరుగైన ట్రాఫిక్ నిర్వహణ, పర్యాటక ప్రాంతాల్లో పర్యావరణహిత కార్యక్రమాల నిర్వహణ, సీసీ టివీల ఏర్పాటు, పోలీసు, మెడికల్ ఎమర్జెన్సీ సర్వీస్‌ల ఏర్పాటు తదితర పర్యాటక హిత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జీహెచ్‌ఎంసీ తన నివేదికలోపేర్కొంది. కాగా పర్యాటక స్థలాల్లో మెరుగైన పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ ద్వారా పర్యాటకహిత కార్యక్రమాలు చేపట్టినందుకు గుర్తింపుగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు వరుసగా రెండవసారి కేంద్ర పర్యాటక శాఖ అవార్డు ప్రకటించడం పట్ల నగర మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్‌లు హర్షం వ్యక్తం చేశారు. నగరంలో మరింత సమర్థవంతంగా స్వచ్ఛ కార్యక్రమాలను చేపట్టేందుకు ఈ అవార్డు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మేయర్ రామ్మోహన్ పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది చేసిన క ృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించిందని కమిషనర్ దానకిషోర్ పేర్కొన్నారు.

## టీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక



అచ్చంపేట (బల్మూర్) సెప్టెంబర్ 27(ప్రజాపాలన): అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం మైలారం గ్రామంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో దాదాపు రెండు వందల మంది కార్యకర్తలు చేరడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీ క ృష్ణ గారి ఆధ్వర్యంలో మైలారం గ్రామ పంచాయతీకి చెందిన కార్యకర్తలు యువకులు టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ పాలన చూసి నిధులు నియమకాలు నీళ్లు గూర్చి ఏర్పడిన తెలంగాణ నలుగురి చేతిలో బందీ అయినది కేసీఆర్ మాట తప్పిన ముఖ్యమంత్రి దళిత సిఎం డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఉద్యోగాలు ఏవీ కల్పించనందుకు టీఆర్ఎస్ పార్టీ నుండి 200మంది కార్యకర్తలు నాయకులు డాక్టర్ వంశీక ృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో శ్రీపతిరావు ధర్మానాయక్ భగవాన్ రెడ్డి బిసి సంఘ నాయకులు మెరుగు శ్రీనివాస్ గ్రామ నాయకులు బాలీశ్వరయ్య ప్రభాకర్ జగదీశ్వర్ సైదులు వెంకటయ్య గుడిని శివ ధార శివకుమార్ దారా రవి ఎల్ మల్లయ్య హెల్ తిరుమలయ్య ఏ కమలాకర్ ఏ బాల్నారాయణ ఏ బిచ్చయ్య ఊదరి తిరుపతయ్య బాల క ృష్ణాచారి రమేష్ వడ్డీ శ్రీశైలం సుంకరి భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బీఎల్ఎఫ్ పట్ల ప్రజలు ఆదరణ చూపిస్తున్నారు



కల్లూరు, ప్రజాపాలన న్యూస్, సెప్టెంబర్ 27 : బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) పట్ల ప్రజలు ఆదరణ చూపిస్తున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావు అన్నారు. గురువారం ఆ పార్టీ మండల కార్యదర్శి దోమతొట్టి పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం నుండి సిపిఎం పార్టీ అభ్యర్థిగా మాచర్ల భారతి పోటి చేస్తున్నారని ఆమెను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్, టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా అవతరించిన బిఎల్ఎఫ్ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. అమరవీరుల త్యాగాల ద్వారా ఏర్పాటైన తెలంగాణ దొరల దోపిడికి గురైందని విమర్శించారు. అగ్రవర్ణ పేదలకు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల అభివృద్ధి బిఎల్ఎఫ్‌తోనే సాధ్యమన్నారు. రైతాంగ, నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఎం పార్టీకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తన్నీరు కృష్ణవేణి, బట్టు నర్సింహారావు, దోమతొట్టి పుల్లయ్య, సామినేని వీరభద్రం, మాదాల వెంకటేశ్వరరావు, షేక్ భాజా తదితరులున్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

వలిగొండ ప్రజా పాలన:- మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలో పైళ్ళ పౌండేషన్ వారి సహకారంతో నిర్మించిన వాటర్ ఫిల్టర్ ను ప్రారంభిస్తారు అలాగే ప్రొద్దుటూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వర్కట్ పల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమమంలో పాల్గొనడానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ టి.అర్.ఎస్ అభ్యర్థి గౌరవ శ్రీ పైళ్ళ శేఖర్ రెడ్డి విచ్చేసి ప్రచారం ప్రారంభిస్తున్నట్లు అన్నారు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బద్దం భాస్కర్ రెడ్డి తెలియజేశారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 103 వ జయంతి వేడుకలు



నేరేడుచర్ల. ప్రజాపాలన న్యూస్. మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 103 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల పద్మశాలి సంఘ అధ్యక్షుడు చెరువుపల్లి నరసింహ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వతంత్ర సమరయోధుడు తొలివిడత ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ కొరకు తన మంత్రి పదవిని త్యాగం చేసిన మొదటి ఉద్యమకారుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముశం నరసింహ, గుర్రం మార్కండేయ, పిల్లలమర్రి పుల్లయ్య, కొంగరి శ్రీను,పున్నా వెంకటేశ్వర్లు, నక్కా రమాదేవి, రావిరాల జనయ్య, నక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాల సాధనకై పోరాడుదాం: పిడిఎస్‌యు, పివైఎల్



తొర్రూరు మహబూబాబాద్/ (ప్రజాపాలన): ఆంగ్లేయ వలస పాలనపై దోపిడీపై తిరగబడ్డ విప్లవ యువకిశోరం సహిద్ భగత్ సింగ్ ఆశయ సాధనకై విద్యార్థిని విద్యార్థులు పాటుపడాలని పివైఎల్ జిల్లా అధ్యక్షుడు తండ సురేష్ అన్నారు, స్థానిక పిడిఎస్యు కార్యాలయంలో సహిద్ భగత్ సింగ్ 110వ జయంతి సభ పిడిఎస్యు పివైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ

భగత్ సింగ్ కుటుంబం చిన్నతనం నుండే దేశభక్తిని నూరిపోసింది అని అన్నారు, తను పెరుగుతున్న కొద్దీ వలస దోపిడీపై కోపాన్ని ద్వేషాన్ని పెంచుకున్నాడని అన్నారు, తనలాంటి ఎంతో మంది యువతరాన్ని చైతన్యపరిచి ఆంగ్లేయులను ఈ దేశం నుంచి వెళ్లగొట్టడానికి పెద్ద సైన్యాన్ని తయారు చేశాడని అన్నారు, ఆజాద్ చంద్రశేఖర్ బట్టు కేశ్వర్ దత్ లాంటి ఎందరో వీరులతో దేశం కోసం పోరాడారని అన్నారు, తెల్ల బద్మాష్ పాలనే కాదు నల్ల బద్మాష్ లా పాలనలో సహించనని అంటూ ఎన్నో విలువైన అమూల్యమైన గ్రంథ రచన కూడా చేశాడని అన్నారు, నేడు సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనపై భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పాటుపడాలని అదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు, ఈ కార్యక్రమానికి పీడీఎస్యూ టౌన్ కార్యదర్శి ఇస్లావత్ మంగిలాల్, ఉప అధ్యక్షుడు ప్రవీణ్, పీవైఎల్ జిల్లా నాయకులు దేవా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారూ...రైల్వే అండర్ బ్రిడ్జి ఇలానే ఉంటుందా...?



**(మొదటి పేజీ తరువాయి)**భద్రాద్రి కొత్తగూడెం(ప్రజాపాలన ప్రతినిధి): కొత్తగూడెం రైల్వే అండర్‌బ్రిడ్జి ప్రమాదం అంచులో ఉంది. అంతేకాకుండా ఈ బ్రిడ్జి పాదచారులకు, వాహనదారులకు చుక్కులు చూసిస్తోంది. లక్షలు వెచ్చించి నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి జనం ఉపయోగంలేకుండాపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వస్తే బ్రిడ్జి చెరువును తలపిస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరద నీరు మొత్తం నిలువ ఉండడం వల్ల బ్రిడ్జి మధ్యలో ఉన్న రహదారిపై కంకర కొట్టుకుపోయి పెద్ద పెద్ద గుంటలు ఏర్పడినాయి. గుంటలతో పాటుగా ఇనుప చువ్వలు బయటకు వచ్చి దర్శనమిస్తున్నాయి. తాజాగా రెండు రోజులుగా కురిసిన వర్షాలతో అండర్ బ్రిడ్జి మరింత దారుణంగా తయారైంది. వర్షానికి ఇసుక పేరుకుపోయి ఫలితంగా వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఇసుకతో ద్విచక్రవాలు జారిపడుతున్నాయి. కారణంగా వాహనదారులు గాయాలపాలౌతున్నారు. వర్షం వస్తే వరద నీరు నిండి ఇప్పటికే ఏర్పడిన గుంటలలో వాహన చక్రాలు ఆ గుంటలో పడి కిందపడుతున్న సంఘటనలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా ఇటు మున్సిపల్ అటు అర్అండ్‌బి శాఖల వారు పట్టించుకునే పరిస్థితి కనబడడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఇకపోతే ఇరువైపుల ఉన్న ప్లాట్ పామ్స్ దారుణంగా ఉన్నాయి. ప్లాట్‌పామ్స్‌పై ఉన్న సిమెంట్ బిల్లులను తొలగించి ప్రక్కనే వేయడం, ఆ బిల్లల నుండి వెలువడిన ఇనుక చువ్వలతో ప్రమాదం పొంచి ఉంది. నడవలేని పరిస్థితి నెలకొంది. ప్రమాదవశాత్తు వాహనదారులు కిందపడే సమయంలో ఇనుక చువ్వలపై పడితే ప్రాణాలు పోయే అవకాశంలేకపోలేదు. ఇంతా దారుణంగా ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఈ బ్రిడ్జి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు సైతం తమకేమి పట్టనట్లుగా ఉండడం గమనార్హం. బ్రిడ్జి నుండి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ గతంలో సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో బ్రిడ్జి మధ్యంలో పేరుకుపోయిన వరదనీటిలో నాట్లు వేసే కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దపడుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాలు పోకముందే బ్రిడ్జికి మరమ్మతులు చేయాలి...**

ప్రమాదకరంగా ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జితో వాహనదారుల ప్రాణాలు పోకముందే అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు అదే నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదవశాత్తు ఎవ్వరివైనా ప్రాణాలుపోతే ఎవ్వరు బాధ్యత వహిస్తారని వాహనదారులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అర్అండ్‌బి లేదా మున్సిపల్ శాఖల అధికారులు స్పందించి రైల్వే అండర్ బ్రిడ్జికి మరమ్మత్తులు చేయాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వలహిస్తామని హెచ్చరిస్తున్నారు.

## సచివాలయానికి రాని కేసిఆర్‌ను పామ్‌హౌజ్‌కే పరిమితం చేయాలి

## -టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర సమన్వయ సమితి సభ్యులు దుద్దుకూరి సుమంత్



మధిర, సెప్టెంబర్ 27 : రాష్ట్ర ముఖ్యమంత్రి హెూదాలో ఉండి ఏనాడు సచివాలయాన్ని తిరిగి చూడని ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఫామ్‌హౌజ్‌కు పరిమితం చేయాలని టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర సమన్వయ సమితి సభ్యులు దుద్దుకూరి సుమంత్ తెలిపారు. మధిర పట్టణంలోని స్థానిక రిక్రియేషన్ క్లబ్ నందు జరిగిన టిఎన్‌ఎస్‌ఎఫ్ మధిర నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు, యువకుల బలిదానం ద్వారా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం ఈనాడు వారి యోగక్షేమాలను చూడటంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. విద్యార్థులకు రావాల్సిన ఉపకారవేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్స్ వేలకోట్ల బకాయిలు ఉన్నాయని, ఫలితంగానే కళాశాల యాజమాన్యాల వైఖరితో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారని విమర్శించారు. విద్యార్థులే కాకుండా కార్మిక, కర్షక, రైతాంగాన్ని, దళితులను, గిరిజనులను, వెనకబడిన వర్గాలను, మైనార్టీలను విస్మరించి పాలన సాగిస్తున్నారని వారు దుయ్యబట్టారు. కేసిఆర్ హిట్లర్ పాలనను అంతమొద్దించేందుకు ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి రాబోయే రోజుల్లో మహాకూటమిని బలపర్చి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కేసిఆర్ గద్దె దిగేంతవరకు ఈ ఉద్యమం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి మధిర నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, టిఎన్‌ఎస్‌ఎఫ్ మధిర నియోజకవర్గ బాధ్యులు వాసిరెడ్డి అనిల్‌కుమార్, బత్తుల అభిరాయ్, నిడమనూరి సాయి, మువ్వా రాఖీ, యర్రం వెంకటకృష్ణ, బాధం అనీల్, చెరుకుమల్లి వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 1వ తేదీన బాలకృష్ణ పర్యటన : ప్రముఖ సినీ నటుడు హిందూపురం అసెంబ్లీ సభ్యులు నందమూరి బాలకృష్ణ ఈ నెల 1వ తేదీన మధిర పట్టణానికి రానున్నారని, సోమవారం కృష్ణాజిల్లా నందిగామ నుండి రాయపట్నం చేరుకుని అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి దెందుకూరు గ్రామానికి చేరుకుని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ర్యాలీగా మధిరకు చేరుకుని జిలుగుమాడు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అభిమానులతో సమావేశమవుతారని, అక్కడి నుండి బోనకల్ మండలంలో పర్యటించి సత్తుపల్లికి వెళ్ళనున్నట్లు స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. ఈ పర్యటను టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జెఏసి జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

భద్రాచలం: భద్రాచలంలోని స్థానిక అంబేద్కర్‌లోని గోదావరి లాడ్జి వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో జెఏసి కన్వీనర్ కుప్పాల నాగరాజు గారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా తీరని సమస్యగా ఉన్నటువంటి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు అక్రిడేషన్ సమస్యలు, హెల్త్ కార్డుల సమస్యలు, అందరూ కలిసి పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని అదే విధంగా రాష్ట్రంలోని అన్ని జర్నలిస్ట్ యూనియన్‌లు జర్నలిస్టుల సమస్యల పోరాటానికి ఒక జెఏసిగా ఏర్పడటం అత్యంత శుభ సూచకమని కాబట్టి ప్రతి ఒక్క జర్నలిస్టు రిలే నిరాహార దీక్షలు జరిగిన అన్ని రోజులు తమ తమ వంతు పాత్ర పోషించాలని తెలియజేసారు. మొదటి రోజు శిబిరంలో జెఏసి కోకన్వీనర్‌లు అయిన జ్ఞానేందర్, బందు కిరణ్, సత్యానంద్, పిల్లిరాజు, దిలీప్, మోహన్‌రావు, బాబురావు, ప్రసాద్, కటారి కృష్ణ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈ రోజు దీక్షా శిబిరాన్ని సీనియర్ జర్నలిస్ట్ అయిన కోనా ఆనంద్‌కుమార్ గారు, బి.వి. రమణా రెడ్డి గారు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు తెల్లం వెంకటరావు, మానెరామకృష్ణ, ఎస్.ఎ. రసూల్ అజీమ్, కాంగ్రెస్ నేతలు బొలిశెట్టి రంగారావు, జడ్పిటిసి రవికుమార్ తదితరులు దీక్షలకు మద్దతు తెలిపారు.

# నేటి ప్రైవేట్ పాఠశాలల బంద్‌కు సహకరించండి

## - ట్రస్మా మండల అధ్యక్షుడు చిన్నాల కట్టయ్య



కేసముద్రం, సెప్టెంబర్ 27 (ప్రజా పాలన): ప్రైవేటు పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నేడు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్ కు సహకరించి, విజయవంతం చేయాలని కేసముద్రం మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘ అధ్యక్షుడు చిన్నాల కట్టయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో కీలకమైన సకల జనుల సమ్మె లో ఆర్థికంగా నష్టపోయినా కూడా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సహకరించాయి. అలాంటి ప్రైవేట్ పాఠశాలల మనుగడ తెలంగాణ రాష్ట్రం లో చాలా దయనీయంగా ఉందని, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల, ఉపాధ్యాయుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# కేసముద్రంలో హాసిని జనరల్, దంత వైద్యశాల ప్రారంభం



కేసముద్రం, సెప్టెంబర్ 27 (ప్రజా పాలన): కేసముద్రం మండల కేంద్రంలోనున్న ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా హాసిని జనరల్, దంత వైద్యశాల ను గురువారం రోజున కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జాటోత్ హుస్సేన్ నాయక్, పారిశ్రామికవేత్త వద్దిరాజు కిషన్, ఎస్సై బి. సతీష్ లు కలిసి సంయుక్తంగా ప్రారంభం చేశారు. ఆ తర్వాత ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు 24 గంటలు అందుబాటులో దంత వైద్యాన్ని తీసుకురావడం శుభసూచకమని, మున్ముందు అత్యాధునిక సేవలను తీసుకురావాలని డాక్టర్లు వీరన్న నాయక్, వెంకటేశ్వర్లు కు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వోలం చంద్ర మోహన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం నాగేశ్వరరావు, వీరు నాయక్, టీఆర్ఎస్ నాయకులు నజీర్ అహ్మద్, వోలం శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకే మన ఓటు - షానబండ గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం



వెల్గటూర్ : సెప్టెంబర్ 27 (ప్రజా పాలన) వెల్గటూర్ మండలంలోని షాన బండ గ్రామస్తులు కారు గుర్తుకే ఓటు వేస్తామని. తాజా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ సమక్షంలో ఎం.పీ.పీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. రైతులకు కావలసిన వ్యవసాయ పెట్టుబడి సహాయం, ఇస్తున్నామని తెలియజేశారు. అనంతరం ఎండపల్లి గుల్లకోట, వెల్గటూర్, రాజారామ్ పల్లి లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ గ్రామాలకు సంబంధించిన ముఖ్య నాయకులతో రాబోయే ఎన్నికల గురించి రచన చేశారు. ఈ కార్యక్రమంలో జె.పి.టి.సి గంగుల పద్మ అశోక్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ముల్కల గంగారం, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు ఎలైట్ కృష్ణారెడ్డి, తె.రా.స మండల శాఖ అధ్యక్షులు మూగల సత్యం, కోటిలింగాల దేవస్థానం చైర్మన్ నారాయణ రావు, తె.రా.స ఎస్.సి సెల్ మండలాధ్యక్షులు కొప్పుల సురేష్ , వైస్ ఎం.పీ.పీ రంగు సత్తయ్య, ఎం.పీ.టీ. సీలు పత్తిపాక వెంకటేష్, ఇప్పలి లచ్చయ్య, గోల శంకరయ్య మాజీ సర్పంచులు రామ్ రెడ్డి, సత్యనారాయణ కుంటాల రాజు ,పొడిటిరవి, యాగండ్ల శ్రీను, జక్కుల రాములు, గంగాధర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్ ,నూనె శ్రీనివాస్ సుధాకర్ రావు,గెల్లి శెకర్, బందెల రాజు, మద్ది మురళి, పెద్దూరు భరత్, రావు సుగ్రీవ రావు, రాపాక శ్రీను, జగడం కోటి, రఫీ, మధుకర్, శ్రీధర్, కాసం సంతోష్, ఏలేటి చంద్రారెడ్డి, పొడే టి రవి, జూపాక కుమార్, పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఘనంగా కాంగ్రెస్ పార్టీ జండా



దామరచర్ల ప్రజాపాలన న్యూస్... దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బొత్తలపాలెం .నరసాపురం. కల్లేపల్లి .గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జండా పండగను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మాయ మాటలతో మోసపూరిత మైనటువంటి వాగ్దానాలతో ఈ నాలుగున్నర సంవత్సరాలు ప్రజలని మాటలతో మభ్యపెట్టి కాలయాపన చేసి ప్రజలను మోసం చేశారన్నారు విద్యార్థులకు లక్ష ఉద్యోగాల భర్తీ చేస్తామన్న కేసీఆర్ గారు కేవలం 24 వేల ఉద్యోగాలు కల్పించారు తప్ప కెసిఆర్ గారు అన్న మాట నిలబెట్టుకో లేదన్నారు విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తోంది ఈ ప్రభుత్వం తెలంగాణ వస్తే విద్యార్థులు బాగుపడతారు ఉద్యోగాలు వస్తాయి అనుకున్నారే తప్ప కేవలం కేసిఆర్ కుటుంబానికి ఉద్యోగాలు కల్పించుకొన్నారు తప్ప విద్యార్థులను పూర్తిగా అన్యాయం గురి చేసింది. ఈ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానన్న తెలంగాణ ప్రభుత్వం మాటలతో రైతులను ఇబ్బంది పెట్టినరు తప్ప ఇప్పటికీ కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదు రైతు లు పూర్తిగా కేసిఆర్ మాటలకి అన్యాయానికి గుర య్యారు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పులపాలై పోవడం జరిగింది రైతులను కూడా నిండా ముంచిన తెరాస ప్రభుత్వం. గిరిజనులకి 12% రిజర్వేషన్ కల్పిస్తాం అన్న కేసీఆర్ రిజర్వేషన మాట ఊసే లేకుండా పోయింది గిరిజన లో కూడా తెలంగాణ ప్రభుత్వం లో మోసం కి అన్యాయానికి గుర య్యారు. మిషన్ భగీరథ పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దండుకున్నారు తప్ప ఇప్పటివరకు ఇంటింటికీ మిషన్ భగీరథ నల్ల నీరు రాలేదన్నారు దళితులకు మూడెకరాల భూమి ఇస్తానన్న కేసీఆర్ మాయ మాటలకే పరిమితమై తప్ప ఇప్పటివరకు ఒక్క పేదలకు మూడెకరాల భూమి ఇచ్చిన పాపాన లేదు రెండు పడకల ఇల్లు అన్నాడు ఇప్పటివరకు ఒక్క పేదలకు పేదలకు కూడా రెండు పడకల ఇల్లు ఇవ్వలేదన్నా కేవలం తెరాస ప్రభుత్వం నాయకులకు కార్యకర్తలకు ఏజెంట్ గా పనిచేస్తుంది తప్ప నాలుగున్నర సంవత్సరాలు ప్రజలను పట్టించుకోలేదన్నారు రానున్న ఎన్నికలలో ప్రజలు గద్దె దింపడానికి సిద్ధంగా ఉన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు విద్యార్థులకు రైతులకు వికలాంగులకు వితంతువులకు అన్ని రంగాల ప్రజలను ఆదుకుంటాం రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఢిల్లీ నుంచి గల్లీ వరకు పార్టీ గెలుపు ఖాయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శంకర్ నాయక్ .స్కైలాబ్ నాయక్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల కోటిరెడ్డి .గాలం వెంకన్న .చందాల సదానందం. నర్సింహారెడ్డి .ఖాదర్ . సోమయ్య .సైదిరెడ్డి. పూర్ణ. బసవయ్య .పగిడి రామలింగయ్య .గాజుల శ్రీనివాస్ . పొదిల శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత నాది

## - ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## - నాల్గో రోజు దీక్షకు పలువురి సంఘీభావం




మధిర, సెప్టెంబర్ 27: జర్నలిస్టులందరికీ ఇండ్లస్థలాలు మంజూరు చేసే బాధ్యత తమదేనని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మధిర పట్టణంలో గత నాలుగు రోజులుగా ఇండ్ల స్థలాలు కేటాయించాలని రిలే నిరాహారదీక్షలు చేస్తున్న జర్నలిస్టుల దీక్షా శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కావాలని డిమాండ్ చేయటం వారి న్యాయమైన కోర్కె అని, ఆ కోర్కెను తీర్చే బాధ్యతను కేసిఆర్ ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుందని అన్నారు. జర్నలిస్టుల ద్వారా ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని, రాష్ట్ర సాధనలో ముఖ్యభూమిక పోషించిన వారి బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానిని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను కేసిఆర్ దృష్టి కి తీసుకెళ్లి తానే బాధ్యతవహించి త్వరలోనే ఈ సమస్య పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జర్నలిస్టులకు ఇండ్లస్థలాలకు కావాల్సిన స్థలాన్ని పరిశీలించి వారికి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ మంగీలాల్‌కు ఆదేశించారు. అనంతరం జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. అలాగే దీక్షా శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు నన్నె విజయప్రతాప్, రాష్ట్ర నాయకులు శ్రీధర్‌రెడ్డి, విజయరాజు, మల్లు శివరాం, మధిర నగరపంచాయతీ వైస్‌చైర్మన్ దిరిశాల వినోద, బులియన్ మర్చంట్ సభ్యులు తదితరులు సందర్శించి సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మధిర నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, పట్టణ కార్యదర్శి దేవిశెట్టి రంగారావు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు, అరిగె శ్రీను, యన్నం కోటేశ్వరరావు, మొండితోక నాగరాణి, మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, చావా రామకృష్ణ, మల్లాది వాసు, కోనా ధనికుమార్ తదితరులు పాల్గొన్నారు. నాల్గొవ రోజు దీక్షలో పాగి బాలస్వామి, జి.వెంకటేశ్వర్లు(జివి), శ్రీరామోజు యోగేష్, పసుపులేటి నాగేంద్రశ్రీనివాసరావు, మువ్వా రామకృష్ణ, శ్రీధర్, సుధీర్, రాజేష్, బిక్కి లక్ష్మణ్, హర్షవర్ధన్ కొంగర విజయ్, కోట రాకేష్ తదితరులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రావిరాల శశికుమార్ మువ్వా మురళీ, రావూరి కృష్ణప్రసాద్, రాము, దోర్నాల వేణు, నాగరాజు, అప్పారావు, వినయ్‌కుమార్, వెంకట్, సందీప్, అప్పారావు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి శంకర్ నాయక్ ఆర్థిక సాయం



కేసముద్రం, సెప్టెంబర్ 27 (ప్రజా పాలన): కేసముద్రం మండలం ధన్నసరి గ్రామ శివారు రేకుల తండాకు చెందిన భూక్య రక్మ (45) విష జ్వరంతో మ ృతి చెందగా గురువారం వారి కుటుంభ సభ్యులను తాజా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఓదార్చి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బండారు వెంకన్న, దామరకొండ ప్రవీణ్, బానోత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.